


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

ఆదివారం,
మే 17, 2026

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-


# బండి భగీరథ్ సరెండర్



**14 రోజుల రిమాండ్ విధించిన కోర్టు**

**రోజంతా ఉత్కంఠ తర్వాత పోలీసుల ఎదుట హాజరు**

**లుకౌట్ నోటీసులు, ఐదు బృందాలతో గాలింపు**

**చర్లపల్లి జైలుకు తరలింపు.. స్టేషన్ వద్ద భారీ బందోబస్తు**

**బాధితురాలి వాంగ్మూలం నమోదు..**

**14 మంది యూట్యూబర్లపై కేసులు**

**"చట్టంపై గౌరవంతోనే కుమారుడిని అప్పగించా" : బండి సంజయ్**

హైదరాబాద్ : పోక్సో కేసులో నిందితుడిగా ఉన్న బండి భగీరథ్‌ను శనివారం రాత్రి పోలీసులు అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చగా, న్యాయమూర్తి 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించారు. అనంతరం అతడిని చర్లపల్లి జైలుకు తరలించారు. హైకోర్టులో ముందస్తు బెయిల్, అరెస్టు నుంచి రక్షణకు ఉపశమనం లభించకపోవడంతో ఉదయం నుంచే కేసులో వేగంగా పరిణామాలు మారాయి. పోలీసులు ఉదయం నుంచే భగీరథ్‌ను పట్టుకునేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. హైదరాబాద్, కరీంనగర్‌లలో ఐదు ప్రత్యేక బృందాలతో గాలింపు నిర్వహించారు. విదేశాలకు పారిపోయే అవకాశముందనే అనుమానంతో లుకౌట్ సర్క్యులర్ జారీ చేశారు. బంజారాహిల్స్‌లోని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ నివాసంలో కూడా తనిఖీలు నిర్వహించడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. అయితే అక్కడ భగీరథ్ లభించకపోవడంతో పోలీసులు తిరిగి వెళ్లిపోయారు. పోక్సో కేసు నమోదైన తర్వాత నుంచి భగీరథ్ ఫోన్ స్విచ్‌ఆఫ్‌లో ఉండటంతో పోలీసులు కాల్‌డేటా రికార్డులను విశ్లేషించారు. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, యూసుఫ్‌గూడ ప్రాంతాల్లోని అతని స్నేహితుల ఇళ్లలో తనిఖీలు చేపట్టారు. మరో ప్రత్యేక బృందం కరీంనగర్‌లోని అతని ఇంటితో పాటు బంధువులు, స్నేహితుల నివాసాల వద్ద గాలింపు నిర్వహించింది.

ఇదే సమయంలో భగీరథ్ లొంగిపోతాడనే ప్రచారం జోరుగా సాగింది. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని అన్ని పోలీస్‌స్టేషన్లను అప్రమత్తం చేయడంతో ఎక్కడైనా హాజరయ్యే అవకాశముందని పోలీసులు భావించారు. ఈ క్రమంలోనే రాత్రి సమయంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ తన కుమారుడిని తానే పోలీసులకు అప్పగించినట్లు ప్రకటన విడుదల చేశారు. ఆ ప్రకటన వెలువడిన కొద్దిసేపటికే భగీరథ్‌ను అప్పా జంక్షన్ సమీపంలో అదుపులోకి తీసుకున్నామని పోలీసులు ప్రకటించారు. రాత్రి 9 గంటల ప్రాంతంలో నాలుగు కార్లలో ఇద్దరు న్యాయవాదులతో కలిసి భగీరథ్ పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. స్టేషన్ వద్ద ముందస్తుగా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. భగీరథ్ తరఫు న్యాయవాదులు ముందుగానే స్టేషన్‌కు రావడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని బారికేడ్లు ఏర్పాటు చేసి అదనపు బలగాలను మోహరించారు.

అరెస్టు అనంతరం భగీరథ్‌కు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం మేడ్చల్ కోర్టులో హాజరుపర్చగా న్యాయమూర్తి 14 రోజుల రిమాండ్ విధించారు. అర్ధరాత్రి సమయంలో పోలీసులు అతడిని చర్లపల్లి కేంద్ర కారాగారానికి తరలించారు. ఈ కేసులో భాగంగా బాధితురాలిని శనివారం మేడ్చల్ కోర్టుకు తీసుకెళ్లి న్యాయమూర్తి ఎదుట బీఎన్‌ఎస్ సెక్షన్ 183 ప్రకారం వాంగ్మూలం నమోదు చేశారు. పోక్సో కేసుల్లో ఈ ప్రక్రియ అత్యంత కీలకంగా పరిగణించబడుతుంది. వీడియో రికార్డింగ్‌తో ఈ వాంగ్మూలాన్ని భద్రపరిచారు. బాధితురాలి తల్లి వాంగ్మూలాన్ని కూడా పోలీసులు నమోదు చేశారు.

ఇక మైనర్ బాధితురాలిపై సోషల్‌మీడియాలో తప్పుడు ప్రచారం చేశారన్న

# మోదీ విధానాలతో ఆర్థిక వ్యవస్థ కుదేలు

పెట్రో ధరల పెంపుపై సీఎం రేవంత్ ఆగ్రహం

ఎన్నికల ముందు హామీలు.. తర్వాత ధరల భారం

లీటరుకు రూ.3 పెంపుతో సామాన్యులపై మోత

ఇరాన్ యుద్ధాన్ని సాకుగా చూపుతున్న కేంద్రం

రవాణా, నిత్యావసరాల ధరలపై తీవ్ర ప్రభావం

ఆత్మనిర్భర్ నినాదం విఫలమైందన్న రేవంత్

రైతులు, యువతకు కేంద్రం ఇచ్చిన హామీలు గాలిలోనే

పెట్రో, డీజిల్ ధరల పెంపు వెంటనే వెనక్కి తీసుకోవాలి



హైదరాబాద్: కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వ ఆర్థిక విధానాలు దేశాన్ని తీవ్ర అస్థిరత వైపు నెడుతున్నాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర స్థాయిలో విమర్శించారు. తాజాగా కేంద్రం పెట్రోల్, డీజిల్ ధరలను పెంచిన నిర్ణయం సామాన్య ప్రజలపై మరింత భారం మోపేదిగా మారిందన్నారు. ఈ మేరకు శనివారం ఆయన సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా స్పందించారు. ఎన్నికల ముందు ఇంధన ధరలను పెంచబోమని పదేపదే హామీలు ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల ఫలితాలు వెలువడిన కొద్ది రోజులకే లీటరుకు రూ.3 చొప్పున పెంచడం ప్రజలను మోసం చేయడమేనని ఆయన ధ్వజమెత్తారు. ప్రపంచవ్యాప్తంగా చోటుచేసుకుంటున్న ఉద్రిక్త పరిస్థితులను సాకుగా చూపుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజలపై భారాలు మోపుతోందని

## వడగాల్పులకు 3,000 కోళ్లు బలి.. పిడుగుపాటుకు యువకుడు, 30 గొర్రెల మృతి



తెలంగాణలో 44.5 డిగ్రీలకు చేరిన గరిష్ఠ ఉష్ణోగ్రతలు

వడదెబ్బకు వనపర్తి జిల్లాలో వేల కోళ్లు మృత్యువాత

రానున్న మూడు రోజులు ఎండలు మరింత పెరిగే అవకాశం

అండమాన్‌లోకి ప్రవేశించిన నైరుతి రుతుపవనాలు

## బండి సంజయ్‌ను బర్తరఫ్ చేయండి: ప్రధాని మోదీకి కవిత లేఖ

ప్రధాని మోదీకి తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత లేఖ

కేంద్ర మంత్రివర్గం నుంచి బండి సంజయ్‌ను తొలగించాలని డిమాండ్

కుమారుడిపై పోక్సో కేసు నమోదు కావడమే ఇందుకు కారణం

హోం శాఖ మంత్రిగా ఉంటే దర్యాప్తు ప్రభావితమవుతుందని ఆరోపణ

నిష్పక్షపాత విచారణ కోసం బర్తరఫ్ చేయాలని విజ్ఞప్తి




## ఐపీఎస్ అధికారి భార్య హత్యకేసు.. నేపాల్‌కు పారిపోయిన కల్పన, ఆమె ప్రియుడు!

విశ్రాంత ఐపీఎస్ అధికారి భార్య తనూజ హత్య కేసులో కీలక పురోగతి

ప్రియుడి ప్లాన్‌ను పక్కాగా అమలు చేసిన పనిమనిషి కల్పన

కల్పనతోపాటు సూత్రధారి వికాస్ కూడా నేపాల్‌కు పరార్

ముఠాలోని సునీల్ అనే వ్యక్తిని ముంబైలో అదుపులోకి తీసుకున్న పోలీసులు



# పేదలకే దగ్గరగా ఇందిరమ్మ ఇళ్లు

పట్టణ నివాస ప్రాంతాల సమీపంలోనే నిర్మాణం

రెండో విడతలో భారీ వెసులుబాట్లు

పై అంతస్తు నిర్మాణాలకు కూడా అవకాశం

మీడియా ఇష్టాగోష్ఠిలో మంత్రి పొంగులేటి



హైదరాబాద్: పట్టణ ప్రాంతాల్లో పేదలు ప్రస్తుతం నివసిస్తున్న ప్రాంతాలకు సమీపంలోనే ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. గత 25 రోజులుగా జిల్లాల వారీగా ప్రజాప్రతినిధులతో సమీక్షలు నిర్వహించి పథకాల అమలుపై వచ్చిన సూచనలను పరిశీలిస్తున్నామని వెల్లడించారు. గత ప్రభుత్వం ఎన్నికల ముందు 38 వేల ఇళ్లను కేటాయించగా, వాటిలో 16 వేల ఇళ్లలో లబ్ధిదారులు నివాసం ఉండటం లేదని శాస్త్రీయ సర్వేలో గుర్తించామని చెప్పారు. ముఖ్యంగా నగరానికి దూరంగా కేటాయించిన ఇళ్లలో చాలావరకు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. అందుకే ఇకపై పేదలకు ఉపాధి, జీవనావకాశాలకు దగ్గరగా ఉండే ప్రాంతాల్లోనే ఇళ్లను కేటాయిస్తామని తెలిపారు. జూన్ 2 నుంచి ప్రారంభమయ్యే రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అనేక వెసులుబాట్లు కల్పిస్తున్నామని మంత్రి చెప్పారు. తక్కువ స్థలాల్లో నివసించే ఉమ్మడి కుటుంబాలకు పై



తెలంగాణలో 25 ఏళ్ల తర్వాత

# 'ఎస్ఐఆర్'

## జూన్ 15 నుంచి ప్రక్రియ షురూ

జూన్ 25 నుంచి జులై 24 వరకు వెరిఫికేషన్ ప్రక్రియ

ప్రతి ఓటర్‌కు రెండు ఫామ్‌లు

జులై 31న డ్రాఫ్ట్ ఓటర్ లిస్ట్ విడుదల

జులై 31-ఆగస్టు 30 మధ్య అభ్యంతరాల స్వీకరణ

అక్టోబర్ 1న తుది ఓటరు జాబితా

## తెలంగాణ హైకోర్టు సీజే కుమారుడి వివాహ రిసెప్షన్ కు హాజరైన రేవంత్‌రెడ్డి



# కృష్ణ గోపాల్ సేవాసమితి ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు

- శని జయంతి సందర్భంగా శనీశ్వరాలయంలో 1000 మంది భక్తులకు ప్రసాద వితరణ
- వృద్ధాశ్రమంలో వృద్ధులకు మధ్యాహ్న భోజన ఏర్పాటు
- అమావాస్య సందర్భంగా పల్లవి గార్డెన్ సమీపంలో పాద చారీలకు అన్న ప్రసాద వితరణ
- సింగరేణి కాలనీ నిరుపేద ప్రజలకు ప్రసాద వితరణ






వార్త మిర్రర్ తెలంగాణ స్టేట్ బ్యూరో

కృష్ణ గోపాల్ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కపిల్ కుమార్ అగర్వాల్ నేతృత్వంలో ఒకే రోజు పలు సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. శని జయంతి సందర్భంగా మునుగనూరు శనీశ్వర ఆలయంలో 1000/ మంది భక్తులకు ప్రసాద పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు, అనంతరం సింగరేణి లేబర్ కాలనీలో నిరుపేదలకు ఉదయం అల్పాహారాన్ని కాలనీ ప్రజలకు అందించారు. మధ్యాహ్నం వృద్ధాశ్రమంలో వృద్ధులకు నిత్య కార్యక్రమంలో భాగంగా వారికి భోజనం ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం ఒంటిగంటకు పల్లవి గార్డెన్స్ సమీపంలో అమావాస్య సందర్భంగా సుమారు 700/ మంది కి పైగా పాదచారి లకు, ఆటో డ్రైవర్లకు, తోపుడుబండ్ల చిరు వ్యాపారులకు, చిన్న వ్యాపారాలు చేసుకునే మార్కెటింగ్ ఏజెంట్లకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

### కృష్ణ గోపాల్ సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు కపిల్ కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ

11 సంవత్సరాలుగా మేము చేస్తున్న సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తున్నామని తెలిపారు. మా సంస్థ సభ్యులు తీవ్రమైన ఎండలో కూడా ఒకేరోజు 4 కార్యక్రమాలు చేసిన అలసిపోకుండా, ఆనందంతో పనిచేయడం నాకు గర్వంగా ఉందని తెలిపారు, మా సంస్థ సభ్యుల మాట ఒకటే నిరుపేదలకు, వృద్ధులకు, అనాధ పాఠశాల విద్యార్థులకు కడుపు



నింపడంలో ఉన్న ఆనందం ఎక్కడా లేదని అంటున్నారు. అది నాకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని తెలిపారు. ఈ పలు సేవా కార్యక్రమాల్లో కృష్ణ గోపాల్ సేవాసమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# కృష్ణ గోపాల్ సేవా సమితి నిర్వహించిన అన్న ప్రసాద వితరణ లో పాల్గొన్న- సీనియర్ జర్నలిస్ట్ గణేష్ సాగర్

- నిరుపేదల ఆకలి తీర్చాలనే వారి లక్ష్యం చాలా గొప్పది- కపిల్ కుమార్ అగర్వాల్ ని అభినందించిన -- గణేష్ సాగర్





వార్త మిర్రర్ తెలంగాణ స్టేట్ బ్యూరో

కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో 11 సంవత్సరాలుగా అనాధ పాఠశాల విద్యార్థులకు, వృద్ధాశ్రమాల్లో వృద్ధులకు, అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు చేపడుతూ, దేవాలయాల్లో భక్తులకు ప్రసాద వితరణ, కార్యక్రమాలు నిర్వహిస్తూ, కరోనా కాలంలో కూడా సేవలు కొనసాగిస్తూ, తీవ్రమైన ఎండల నేపథ్యంలో పాద చారిలకు చల్లని మజ్జిగ అందిస్తూ, చల్లని నీటిని అందిస్తూ, తీవ్ర చలికాలంలో రోడ్డుపై పడుకునే అభాగ్యులకు దుప్పట్లు పంపిణీ చేస్తూ, వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు రాకుండా నిరుపేదలకు మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తూ ముందుకు నడుస్తున్న వారి సేవలను అభినందిస్తూ, నేడు అమావాస్య సందర్భంగా పల్లవి గార్డెన్స్ సమీపంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని కృష్ణ గోపాల్ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులను సంస్థ సభ్యులను అభినందించిన వార్త మిర్రర్ దినపత్రిక తెలంగాణ స్టేట్ బ్యూరో జర్నలిస్ట్ గొల్లూరి గణేష్ సాగర్, వీరి సేవలు ఇలాగే కొనసాగాలని వారిని కొనియాడారు

## భారతీయ జనతా పార్టీ ఓబిసి మోర్చ స్టేట్

### - సెక్రటరీగా పి.రామన్ సింగ్..



సికింద్రాబాద్, వార్త మిర్రర్ మే 16...భారతీయ జనతా పార్టీ ఓబిసి మోర్చ స్టేట్ సెక్రటరీగా(ఆఫీస్) పి.రామన్ సింగ్ నియమితులయ్యారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ఆదేశాల మేరకు ఓబీసీ మోర్చా రాష్ట్ర కమిటీ ఆఫీస్ బేరర్స్, కార్యనిర్వాహక సభ్యులను ప్రకటించింది. ఇందులో భాగంగా బిజెపి మోర్చ సీనియర్ నాయకులు రామన్ సింగ్ ను ఆఫీస్ స్టేట్‌సెక్రటరీగా నియమించారు. ఈ సందర్భంగా రామన్ సింగ్ మాట్లాడుతూ... తన మీద నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్ , బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు లకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తూ, ప్రధాని మోదీ అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తానని తెలిపారు. ఈ సందర్భంగా రామన్ సింగ్ కు కుటుంబ సభ్యులు, మిత్రులు, పార్టీ కార్యకర్తలు, శు భాకాంక్షలు తెలిపారు.

## బంగాళాఖాతంలోకి ప్రవేశించిన రుతుపవనాలు.. వారంలో కేరళను తాకే అవకాశం

నైరుతి రుతుపవనాలు ఈ ఏడాది కాస్త ముందుగానే ఆగమించాయి. బంగాళాఖాతం, అరేబియా సముద్రం, అండమాన్ నికోబార్ దీవుల్లోకి నైరుతి రుతుపవనాలు ప్రవేశించాయని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) శనివారం (మే 16) వెల్లడించింది. రాబోయే మూడు, నాలుగు రోజుల్లో ఆగ్నేయ అరేబియా ప్రాంతంలోని కొంతమేరకు విస్తరించనున్నాయి.. హైదరాబాద్, మే 17: ప్రస్తుతం చురుగ్గా కదులుతున్న నైరుతి రుతుపవనాలు అండమాన్ దాటి అరేబియా సముద్రంలోకి ప్రవేశించాయి. రాబోయే మూడు, నాలుగు రోజుల్లో ఆగ్నేయ అరేబియా ప్రాంతంలోని కొంతమేరకు విస్తరించేందుకు వాతావరణం అనుకూలంగా ఉందని పేర్కొంది. ఈ క్రమంలో మే 26న కేరళ తీరాన్ని రుతుపవనాలు తాకే అవకాశముందని ఐఎండీ పేర్కొంది. సాధారణంగా రుతుపవనాలు జూన్ 1వ తేదీన రుతుపవనాలు భారత్‌లోకి ప్రవేశిస్తాయి. కానీ ఈసారి కాస్త ముందుగానే కేరళను తాకనున్నాయి. గత ఏడాది మే 27వ తేదీన రుతుపవనాలు భారత్‌లోకి వస్తాయని ఐఎండీ అంచనా వేసినప్పటికీ..



## మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్‌ను కలిసిన బీజేపీ రాష్ట్ర నాయకులు కొన్నే సంపత్ రజక

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మే 16 : బీజేపీ రాష్ట్ర నాయకులు కొన్నే సంపత్ రజక శనివారం మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ ను షామీర్పేట్ లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రాంతీయ అభివృద్ధి, ప్రజా సమస్యలు, పార్టీ బలోపేతం మరియు పలు సామాజిక అంశాలపై చర్చించినట్లు సమాచారం. కొన్నే సంపత్ రజక మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేయాలని కోరినట్లు తెలిపారు. అలాగే నియోజకవర్గ ప్రజల సమస్యలను ఎంపీ దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. ఎంపీ ఈటెల రాజేందర్ ప్రజా సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ సమావేశం సానుకూల వాతావరణంలో జరిగినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఈ కార్యక్రమంలో మని, మల్లి కంటి వీరన్న, టెంపుల్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక తరలింపుపై పోలీసుల హెచ్చరిక

### - ఎస్సై కురుమూర్తి



కల్వకుర్తి, మే 16 వార్త మిర్రర్ ప్రతినిధి:- అక్రమ ఇసుక రవాణా తరలింపు చేసే వారినీ కల్వకుర్తి ఎస్సై కురుమూర్తి హెచ్చరించారు. లింగసానిపల్లి, ఎలికట్ట గ్రామ పరిసర ప్రాంతాల్లో అక్రమంగా ఇసుక తరలిస్తున్న 5 ట్రాక్టర్లను పట్టుకొని ట్రాక్టర్ డ్రైవర్లు ,యాజమానుల పై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఎవరైనా అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేసినట్లయితే వారి పై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అక్రమ ఇసుక రవాణాను పూర్తిగా అరికట్టేందుకు ప్రత్యేక నిఘా కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు.

## యువత భవిష్యత్తు కోసం విదేశీ సంస్థలతో ఐక్యత ఫౌండేషన్ చర్చలు



కల్వకుర్తి, మే 16 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి యువతకు దేశీయ, అంతర్జాతీయ స్థాయిలో మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి దుబాయ్‌లో ప్రముఖ గ్లోబల్ రిక్రూట్‌మెంట్ సంస్థ ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దుబాయ్‌కు చెందిన ప్రముఖ అంతర్జాతీయ రిక్రూట్‌మెంట్ మరియు హ్యూమన్ రిసోర్స్ సంస్థ. మనసరా హ్యూమన్ రిసోర్సెస్ కన్సల్టెన్సీ ప్రతినిధులను మర్యాద పూర్వకంగా కలిసి, కల్వకుర్తి ప్రాంత యువతకు ఉపాధి అవకాశాల కల్పనపై విస్తృతంగా చర్చించారు. సమావేశంలో మాట్లాడుతూ.. ఐటీ మరియు నాన్-ఐటీ రంగాల్లో నైపుణ్యం కలిగిన అభ్యర్థులకు ప్రపంచవ్యాప్తంగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్న ఈ సంస్థ దుబాయ్‌తో పాటు అమెరికా, యూరప్ దేశాల్లో కూడా తన సేవలను విస్తరించిందని తెలిపారు. ముఖ్యంగా సాఫ్ట్‌వేర్, ఇంజినీరింగ్, టెక్నికల్, అడ్మినిస్ట్రేటివ్, కార్పొరేట్ తదితర రంగాల్లో నిపుణుల నియామకంలో సంస్థకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. కల్వకుర్తి ప్రాంత యువతలో ఉన్న ప్రతిభ, నైపుణ్యాలు మరియు ఉద్యోగ అవకాశాలపై ఉన్న ఆసక్తిని సంస్థ ప్రతినిధులకు వివరించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, సరైన శిక్షణ, మార్గదర్శకం మరియు అవకాశాలు కల్పిస్తే గ్రామీణ ప్రాంత యువత కూడా అంతర్జాతీయ స్థాయిలో రాణించగలరని పేర్కొన్నారు. అదేవిధంగా రాబోయే నెలల్లో కల్వకుర్తి ప్రాంతాన్ని సందర్శించి స్థానిక యువతకు ఉపాధి అవకాశాలపై అవగాహన కార్యక్రమాలు, ప్రత్యేక జాబ్ డ్రైవ్స్ నిర్వహించాలని సంస్థ ప్రతినిధులను ఆహ్వానించారు. సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆహ్వానానికి సానుకూలంగా స్పందించిన సంస్థ ప్రతినిధులు, త్వరలో కల్వకుర్తి ప్రాంతంలో ఐటీ మరియు నాన్-ఐటీ రంగాలకు సంబంధించిన ప్రత్యేక ఉపాధి కార్యక్రమాలు చేపట్టి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారితో పాటు ప్రముఖ రిక్రూట్‌మెంట్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## నీట్ పేపర్ లీకేజీ పై కఠిన చర్యలు తీసుకోవాలి

### - విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడొద్దు : మాజీ సర్పంచ్ ఎముక జంగయ్య ఆగ్రహం



కల్వకుర్తి, మే 15 వార్త మిర్రర్ ప్రతినిధి:- నీట్ పరీక్ష పేపర్ లీకేజీకి పాల్పడిన ఉద్యోగులను శాశ్వతంగా ఉద్యోగాల నుండి తొలగించాలని, లీకేజీకి సహకరించిన ప్రజాప్రతినిధులను పదవుల నుండి బర్తరఫ్ చేయాలని మాజీ సర్పంచ్ ఎముక జంగయ్య డిమాండ్ చేశారు. శనివారం కల్వకుర్తిలో ఆయన మాట్లాడుతూ.. 2021, 2024 సంవత్సరాల్లో జరిగిన నీట్ పేపర్ లీకేజీల తరువాత కూడా 2026లో మళ్లీ ఇలాంటి ఘటన జరగడం అత్యంత దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నీట్ పరీక్ష నిర్వహణ బాధ్యతల నుండి తప్పుకోవాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి మరియు రాజస్థాన్ విద్యాశాఖ మంత్రి నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని కోరారు. దేశవ్యాప్తంగా సుమారు 22 లక్షల మంది, రాష్ట్రంలో 72 వేలకుపైగా విద్యార్థులు నీట్ పరీక్ష రాశారని, పరీక్ష మళ్లీ నిర్వహించాల్సి వస్తే విద్యార్థులకు ప్రభుత్వాలు నష్టపరిహారం చెల్లించాలని అన్నారు. ఉత్తరాది విద్యార్థులకు అనుకూలంగా వ్యవహరించేందుకు పేపర్ లీకేజీలు జరుగుతున్నాయని, దక్షిణాది విద్యార్థులకు అన్యాయం జరుగుతోందని ఆయన ఆరోపించారు. ఈ లీకేజీల వల్ల విద్యార్థుల సమయం, డబ్బు వృథా కావడంతో పాటు మానసిక ఆందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు. విద్యార్థులు నిరాశ చెందకుండా మనోధైర్యంతో ముందుకు సాగాలని సూచించిన ఆయన, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడితే ప్రజలు ప్రభుత్వాలను క్షమించరని హెచ్చరించారు. భవిష్యత్తులో జరిగే పోటీ పరీక్షలు పారదర్శకంగా నిర్వహించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మాజీ సర్పంచ్ ఎముక జంగయ్య కోరారు.



## ఉద్యమకారుల గౌరవానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది : మోతే శోభన్ రెడ్డి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మే 16 : తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారుల సేవలు, త్యాగాలకు తగిన గౌరవం కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అభినందనీయమని తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ సభ్యుడు మోతే శోభన్ రెడ్డి అన్నారు. ఉద్యమకారుల సంక్షేమం, గుర్తింపు కోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయడం వారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టే చర్య అని పేర్కొన్నారు. శనివారం తార్నాకలోని తన నివాసంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో అనేక మంది యువకులు ప్రాణత్యాగాలు చేశారని, మరికొందరు జైలు జీవితం, పోలీసు కేసులు, ఇబ్బందులను ఎదుర్కొన్నారని గుర్తుచేశారు. ఉద్యమకారులకు గుర్తింపు కల్పించాలనే డిమాండ్ చాలా ఏళ్లుగా కొనసాగుతుండగా, సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు. ఉద్యమకారుల గుర్తింపు, సంక్షేమ చర్యల రూపకల్పన కోసం ప్రభుత్వం జీఓ ఆర్టీ నం.679 జారీ చేసిందన్నారు. ఈ కమిటీకి ప్రభుత్వ సలహాదారు కే.కేశవ రావు చైర్మన్‌గా వ్యవహరిస్తుండగా, సభ్యులుగా మంత్రి పొన్నం ప్రభాకర్ , ఎమ్మెల్సీ కోదండ రామ్ , ఎమ్మెల్సీ--విప్ అద్దంకి దయాకర్, మాజీ ఎమ్మెల్సీ ఎస్. రాములు నాయక్ తో పాటు తాను. నియమితులైనట్లు తెలిపారు.



## డెంగ్యూ నివారణ పై ప్రజలు అవగాహన కలిగి ఉండాలి

కాప్రా, వార్త మిర్రర్,మే 16 : జాతీయ డెంగ్యూ డే ను పురస్కరించుకొని కాప్రా సర్కిల్ పరిధిలోని బిజె ఆర్,జెమ్మిగడ్డ కాలనీలలో చేపట్టిన అవగాహన కార్యక్రమంలో అసిస్టెంట్ ఎంటమాలజిస్ట్ డి.రమేష్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మే 16న భారతదేశంలో జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని జాతీయ డెంగ్యూ దినోత్సవం నిర్వహించుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. వర్షాకాలంలో డెంగ్యూ నివారణకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. డెంగ్యూ జ్వరం పై ప్రజల్లో అవగాహన పెంపొందించడం,నివారణ చర్యలు తీసుకోవడం, దోమల వ్యాప్తిని అరికట్టడం ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు.ఈ సందర్భంగా బిజెఆర్, జమ్మిగడ్డ కాలనీలలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాలనీ వాసులు, మలేరియా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## వాసవి మిత్ర మండలి ఆధ్వర్యంలో అన్నదాన ప్రసాద వితరణ

కాప్రా, వార్త మిర్రర్, మే 16 :వాసవి మిత్రమండలి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆధ్వర్యంలో ఈసీఐఎల్ ఎక్స్ రోడ్ లో అమావాస్య అన్న ప్రసాద వితరణ చేశారు.అనంతరం పేద వృద్ధురాల్లు మాలే వరమ్మ, కొండూరి విజయ, తోడుపునూరి ఉమారాణి,పడకంటి కమలమ్మ లకు కు మే నెల పెన్షన్ వెయ్యి రూపాయలు చొప్పున నాల్గురికి అందజేశారు. ఈ కార్యక్రమం లో అధ్యక్షులు పెద్ది నాగరాజు గుప్త,ప్రధాన కార్యదర్శి రెబెల్లి శ్రీనివాస్ గుప్త, కోశాధికారి కార్యనిర్వాన కార్యదర్శి గంప కృష్ణ గుప్తా, ఉపాధ్యక్షులు తాటి శ్రీనివాస్ గుప్త, నాగేశ్వర్ రావు గుప్త, నంగునూరి అశోక్ గుప్త, కార్యదర్శులు బాచెల్లి నవీన్ గుప్తా, అమర కృష్ణ గుప్తా, బల్లి శ్రీధర్ గుప్త, కార్యవర్గ సభ్యులు ఉప్పల ఆంజనేయులు గుప్త, రాయికంటి వేణు గుప్త, సభ్యులు ఉప్పల శ్రీనివాసులు గుప్త, చంద్రగిరి తారకేశ్వర్ గుప్తా, అర్థం శ్రీనివాస్ గుప్త, నంబూరు నాగేందర్ గుప్త, రవ్వ ఈశ్వర్ గుప్త, బుస్సా శ్రీనివాస్ గుప్త, చంద్రగిరి తాళకేశ్వర్ గుప్తా, గెలివి ప్రసాద్ గుప్తా, రాయికంటి ముత్యాలు గుప్త, పెద్ది శ్రీనివాస్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

## ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు గా మచ్చ నారాయణ నియామకం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 16



భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు గా మచ్చ నారాయణ నియమితులయ్యారు. ఇట్టి నియామకాన్ని రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు సూచన మేరకు ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్ ప్రకటించారు. ఇట్టి బాధ్యతని తనపై నమ్మకం వుంచి, ఈ బాధ్యత రావడానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు, ఎంపీ ధర్మపురి అర్వింద్ కు, అలాగే నియోజక వర్గ ఇంచార్జ్ బోగ శ్రావణి కి జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబుకు, పట్టణ శాఖ అధ్యక్షులు మల్లారెడ్డి కి బిజెపి కుటుంబ సభ్యుల అందరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు.

## జస్టిస్ గుండ చంద్రయ్య మృతికి జిహెచ్ఎంసి స్టాండింగ్ కౌన్సిల్ రాపర్తి వెంకటేష్ గౌడ్ సంతాపం

వార్త మిర్రర్ తెలంగాణ స్టేట్ బ్యూరో



హైకోర్టు మాజీ న్యాయమూర్తి, తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ (హెచ్ ఆర్ సి) తొలి చైర్మన్ డాక్టర్ జస్టిస్ గుండ చంద్రయ్య మృతికి తెలంగాణ జిహెచ్ఎంసి స్టాండింగ్ కౌన్సిల్ రాపర్తి వెంకటేష్ గౌడ్ సంతాపం తెలిపారు వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ న్యాయమూర్తిగా అనేక న్యాయ సేవలు అందించారని, ప్రజలకు ఉపయోగపడే ముఖ్యమైన తీర్పులు ఇవ్వడం జరిగింది అని అన్నారు. ఆయన అనారోగ్య సమస్యలతో బాధపడుతూ హైదరాబాదులో కన్నుమూశారని తెలిపారు. రేపు ఉదయం మహాప్రస్థానంలో అంతక్రియలు జరుగుతాయని ఈ సందర్భంగా వారు తెలిపారు




## ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినికి రివార్డ్ అందజేత

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 16

ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమములో విద్యా వారోత్సవాలలో భాగంగా తేదీ: 16.05.2026 శనివారము రోజున హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో నిర్వహించిన కార్యక్రమములో ఇటీవల ప్రకటించిన ఇంటర్మీడియట్-- 2026 ఫలితాలలో రాష్ట్ర స్థాయిలో సి.ఇ.సి గ్రూపులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన జగిత్యాల జిల్లా కి చెందిన కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయము, రాయికల్ విద్యార్థిని ఎన్. నందినిని (978/1000 మార్కులు)కె. కేశవరావు, ప్రభుత్వ సలహాదారు (ప్రజా సంబంధాలు, విద్య), శ్రీమతి డా.యోగితా రాణా, విద్యాశాఖ సంచాలకులు శ్రీమతి ఎ.దేవసేన, కాలేజీయేట్, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ అభినందించి రూ.25,000/ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో, శ్రీ ఈ. నవీన్ నికోలస్, విద్యాశాఖ కమిషనర్, శ్రీమతి జి. శిరీష, సర్వ శిక్ష అభియాన్ రాష్ట్ర కో ఆర్డినేటర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 16

ప్రభుత్వ పాఠశాలల్లోనే శిక్షణ పొందిన అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో ఒత్తిడి లేని నాణ్యమైన విద్య అందుతుందని ఆలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు భీమనాతి లక్ష్మయ్య అన్నారు. శనివారం రాయికల్ మండలం వీరాపూర్ గ్రామంలో విద్యా వారోత్సవాలు బడిబాట కార్యక్రమంలో భాగంగా నల్లగుట్ట వద్ద పనులు చేస్తున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీల వద్దకు వెళ్లి తమ పిల్లలను ఆలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేర్పించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...... ప్రభుత్వ పాఠశాలల్లో అర్హత కలిగిన అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్య బోధన ఉచితంగా అందిస్తున్నామని, పాఠశాలలో మెరుగైన మౌలిక వసతులు అందిస్తున్నామని తెలిపారు. మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ లు విద్యా కానుకల ద్వారా విద్యార్థులకు ఎలాంటి ఆర్థిక భారం లేకుండా ఆంగ్ల మాధ్యమంలో విద్య అందుతుందన్నారు. ప్రాథమిక విద్య నుండే నైతిక విలువలు, సృజనాత్మకత, ఆంగ్ల మాధ్యమ బోధనపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని తల్లిదండ్రులను కోరారు. ఈ



కార్యక్రమంలో ఎస్ఎంసీ మాజీ చైర్మన్ నల్లాల శేఖర్, ఉపాధ్యాయులు కురిమిళ్ళ నరేష్, నాయకులు దిండిగాల రామస్వామి గౌడ్, ఫీల్డ్ అసిస్టెంట్ కనికరపు లక్ష్మణ్, మేట్లు, ఉపాధిహామీ కూలీలు, తదితరులు పాల్గొన్నారు.

# వైశాఖ మాసం త్రయోదశి సందర్భంగా ప్రత్యేక కుంకుమ పూజలు.

### అమ్మ వారికి ముడుపు, గాజులు సమర్పణ

వార్త మిర్రర్ జగిత్యాల ప్రతినిధి మే 16జగిత్యాల పట్టణశీ చింతకుంట లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి అధ్వర్యంలో వైశాఖ మాసం, శుక్ల పక్షం, శుక్రవారం త్రయోదశి పర్వదినం పురస్కరించుకొని, మాతలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన, లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం చేసారు. పారాయణం అనంతరం మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు. కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వార ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రం మరియు అమ్మ వారి ప్రసాదం తాంబూలం ఆలయ పూజారి ఆశీర్వచనములతో బహుకరించడం జరిగినది. శు క్రవారం అమావాస్య పురస్కరించుకొని మాతలు అమ్మ వారికి గాజులు సమర్పించారు. తదనంతరం అమ్మ వారికి ముడుపులు కట్టారు. ఈ కార్యక్రమము నందు దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వడ్లగట్ల రాజన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ వొడ్నాల శ్రీనివాస్, సహ కార్యదర్శి భారతాల రాజసాగర్, మహిళా సభ్యులు వొడ్నాల లత, వడ్ల గట్ల స్వాతి, భారతాల గీత, లక్ష్మి, లత, సంగీత, కృష్ణ వేణి, యశోద, దివ్య, నీరజ, రేఖా, రుచిత, కావ్య శ్రీ,, సుజాత, భావన, అర్చకులు నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# కేంద్రీయ విద్యాలయానికి, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్స్ లకు స్థలం కేటాయింపు

### జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 16 జగిత్యాల జిల్లా, నియోజకవర్గ ప్రజలకు శుభవార్త... జగిత్యాల జిల్లా చల్ గల్ కు మంజూరైన కేంద్రీయ విద్యాలయనికి 2 ఎకరాల స్థలం, గౌరవ ముఖ్యమంత్రి జిల్లా కు మంజూరు చేసిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్స్ కోసం 10 ఎకరాల స్థలం కేటాయించడం జరిగింది.స్థలం కేటాయింపునకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి, జిల్లా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కి జిల్లా, జగిత్యాల నియోజకవర్గ ప్రజల పక్షాన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. చల్గల్ లో ఉన్న వాలంతరి అనేది అటానమస్ సంస్థ అని రైతుల కోసం ఏర్పాటు చేసింది అని, నేషనల్ హైవేకు దగ్గరగా ఉన్న చాలా విలువైన స్థలాన్ని కేటాయించడం పట్ల ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో 65 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు కాగా, జగిత్యాలకు సైతం మంజూరు చేయాలని కోరగా రెండవ దశలో 8 మంజూరు చేస్తే జగిత్యాల కు సైతం మంజూరు చేయటం జరిగింది అని అన్నారు. బీజేపీ నాయకులు కావాలని కేంద్రీయ విద్యాలయం స్థలం ను రాజకీయం గా వాడుకోవాలని చూస్తున్నారు..విద్య సంస్థల స్థలాల విషయం లో వేరే చోట్ల ప్రజలకు అందుబాటులో స్థలాలను గుర్తించడం జరిగింది. నాకు చల్గల్ లో ఏర్పాటు చేయాలని మొదటి నుండి చిత్తశుద్ధి తో ఉన్న. నేషనల్ హై వే కు దగ్గర లో ఉంది. నేడు 12 ఎకరాల విలువైన స్థలాన్ని కేటాయించడం జరిగింది. జి వో కూడా రావడం జరిగింది. బీజేపీ నాయకులు వారి భాష యాస ను ప్రజలు గమనిస్తున్నారు. నేను అలా మాట్లాడదలచుకోలేదు..జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధి కోసమే నా తాపత్రయం..ప్రత్యేక చొరవ తీసుకుని కేంద్రీయ విద్యాలయం సంస్థ కు జిల్లా కలెక్టర్ తో లెటర్ కూడా ఇప్పిస్తానని, వారికి స్థలం పొజిషన్ ఇస్తారు అని అన్నారు.10 ఎకరాలు ఇంటిగ్రేటెడ్ స్కూల్ కోసం యం డీ గణపతి రెడ్డి కి కూడా స్థలం పొజిషన్



ఇస్తాం..పాఠశాలల ఆట స్థలం కోసం అవసరమైన స్థలాన్ని కేటాయించడానికి తన వంతుగా కృషి చేస్తామని జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అన్నారు. విద్య సంస్థల విషయం లో అన్ని రాజకీయ పార్టీలు రాజకీయ కోణంలో చూడవద్దని, విద్యార్థుల కు నాణ్యమైన విద్య అందించే విధంగా ఆలోచన చేయాలని సూచించారు.

# మైతాపూర్ లో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం

### పంటల మార్పిడి, ప్రకృతి వ్యవసాయం గురించి రైతులకు అవగాహనా

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 16 శనివారం రోజున రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని జగిత్యాల జిల్లా రాయికల్ మండలం మైతాపూర్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పొలాస పరిశోధన స్థానం శాస్త్రవేత్త డా.వై . స్వాతి మాట్లాడుతూ మార్కెట్లో డిమాండ్లో ఉన్న వరి రకాల సాగు పై, తక్కువ యూరియా వాడకం, పంటల మార్పిడి, ప్రకృతి వ్యవసాయం, నిర్దేశించిన పురుగు, తెగుళ్ల, కలుపు మందుల వాడకం లో, సమగ్ర యాజమాన్య పద్ధతుల గురించి, పచ్చిరొట్ట పంటల సాగు, నేల ఆరోగ్యం, అలాగే వరి పంట కోసిన తర్వాత పంట అవశేషాలు కాల్చకుండా నేలలో కలియదున్నటం వంటి వివిధ అంశాల పై రైతులకు అవగాహన కల్పించటం జరిగింది. అలాగే ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి మట్టయ్య వ్యవసాయ శాఖ చేయు కార్యక్రమల గురించి, యూరియా యాప్ గురించి, వచ్చే వానాకాలంలో తప్పనిసరిగా సన్నరకాలను సాగు చేయాలనీ సూచించారు. అదే విధంగా ఉద్యనవన శాఖ ద్వారా అందించే వివిధ రకాల సబ్సిడీ అంశాలు, ఆయిల్ పామ్ పంట యొక్క ఆవశ్యకత పంటకు ప్రభుత్వం అందించే సబ్సిడీ గురించి ఉద్యాన విస్తరణ అధికారి బి. రాజేష్, రైతులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచు టీ. నాగమణి, నాయకులు తలారి రాజేష్, పంచాయతీ సెక్రటరీ వేణు, ప్రజా ప్రతినిధులు,



క్లస్టర్ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధి అంశాల పై మండల అధికారులతో ఎంపీడీవో సమీక్ష

కల్వకుర్తి, మే 16 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి మండలంలోని అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బందితో శనివారం వారాంత సమీక్ష సమావేశాన్ని నిర్వహించినట్లు ఎంపీడీవో తెలిపారు. ఈ సమావేశంలో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఉపాధి హామీ పనులకు అధిక సంఖ్యలో కూలీలను సమీకరించాలని అధికారులకు సూచించారు. అలాగే ఎన్ఎంఎంఎస్ యాప్ ద్వారా రోజుకు రెండు సార్లు హాజరు నమోదు తప్పనిసరిగా అప్లోడ్ చేయాలని ఆదేశించారు.ఇందిరమ్మ ఇండ్ల సర్వేను వేగవంతంగా పూర్తి చేయడంతో పాటు, నిర్మాణంలో ఉన్న ఇండ్ల పనులను త్వరితగతిన పూర్తి చేసి జూన్ 2న గృహప్రవేశాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అదేవిధంగా ఘన వ్యర్థాల నిర్వహణ నియమాల అమలు, బ్యాంకుల ద్వారా పెన్షన్లు పొందుతున్న లబ్ధిదారుల ఆథెంటిఫికేషన్ సర్వేపై కూడా సమీక్ష చేపట్టినట్లు తెలిపారు. మండల అభివృద్ధికి సంబంధించిన ఇతర అంశాల పై కూడా అధికారులకు దిశానిర్దేశం చేశారు.



# తక్కువ ఖర్చుతో ఇల్లు కట్టాలనుకుంటే.. ఇదే సరైన ఐడియా, ట్రెండ్

ఇల్లు కట్టాలంటే ఇటుకలు తప్పకుండా ఉపయోగించాలి. అంతే కాదు ఇటుకలకు తోడుగా సిమెంట్, కాంక్రీట్ వాటిని గోడలు కట్టడం కోసం ఎక్కువగా ఉపయోగించాల్సి ఉంటుంది. కాని మారుతున్న కాలానికి అనుగూణంగా టెక్నాలజీని ఉపయోగించి ఖర్చు తక్కువతో ఇల్లు కట్టేందుకు ఇంటర్ లాక్ ఇటుకలు బెస్ట్ ఆప్షన్‌గా మారాయి. ఇల్లు కట్టడం అనేది ఇప్పుడు ఒక మంచి ట్రెండ్ అవుతోంది. సాధారణ ఇటుకలతో పోలిస్తే వీటి వల్ల చాలా ఉపయోగాలు ఉన్నాయి. సిమెంటు వాడకం తక్కువ ఈ ఇటుకలు ఒకదానికొకటి లాక్ అయ్యేలా ఉంటాయి కాబట్టి గోడలు కట్టేటప్పుడు వరుసల మధ్య సిమెంటు మిశ్రమం వాడాల్సిన అవసరం ఉండదు. కేవలం పునాది, పిల్లర్లు పైన బీమ్స్ దగ్గర మాత్రమే సిమెంటు వాడతారు. ప్లాస్టరింగ్ అవసరం లేదు ఈ ఇటుకలు చూడటానికి చాలా ఫినిషింగ్‌తో ఉంటాయి. కాబట్టి గోడలకు ప్లాస్టరింగ్ చేయకుండానే నేరుగా పెయింట్ వేసుకోవచ్చు. దీనివల్ల ఖర్చు బాగా తగ్గుతుంది. దీనికి సంబంధించి మేస్త్రి నాగేష్ లోకల్ 18తో మరికొన్ని వివరాలు షేర్ చేసుకున్నారు. ఇల్లు కట్టాలంటే ఇటుకలు తప్పకుండా ఉపయోగించాలి. అంతే కాదు ఇటుకలకు తోడుగా సిమెంట్, కాంక్రీట్ వాటిని గోడలు కట్టడం కోసం ఎక్కువగా ఉపయోగించాల్సి ఉంటుంది. కాని మారుతున్న కాలానికి అనుగూణంగా టెక్నాలజీని ఉపయోగించి ఖర్చు తక్కువతో ఇల్లు కట్టేందుకు ఇంటర్ లాక్ ఇటుకలు బెస్ట్ ఆప్షన్‌గా మారాయి. ఉమ్మడి అనంతపురం జిల్లా కదిరి వాసి నాగేష్ మాట్లాడుతూ ఈ ఇటుకలు ప్రస్తుతానికి



చాలా గట్టిగానే ఉన్నాయని.. వర్షం, ఎండకు అన్నిటికి తట్టుకునే స్థాయిలో వీటిని తయారు చేస్తున్నట్లుగా వివరించారు. అయితే ఈ ఇంటర్లాక్ ఇటుకుల వల్ల మామూలుగా నిర్మించుకునే ఇటుకల కంటే ఈ ఇటుకులతో నిర్మాణ సమయం ఆదా మామూలు ఇటుకలతో పోలిస్తే ఈ ఇటుకలతో గోడలు చాలా వేగంగా కట్టవచ్చు. ఖర్చు తగ్గుతుంది. ప్లాస్టరింగ్ సిమెంటు ఖర్చులు తగ్గడం వల్ల మొత్తం నిర్మాణ వ్యయంలో 20% నుండి 30% వరకు ఆదా అయ్యే అవకాశం ఉందంటున్నారు.

# మహిళల కోసం కేంద్ర ప్రభుత్వం అద్భుత అవకాశం...



డిజిటల్ ప్రపంచంలో మహిళలకు కొత్త అవకాశాలు ఎలా తెరుచుకుంటున్నాయో చూపించే మంచి ఉదాహరణ వుమెనియా కార్యక్రమం. ఇది మహిళలు తమ ప్రతిభను పెద్ద మార్కెట్‌లో చూపించుకునే మార్గాన్ని సులభం చేస్తోంది. మహిళల కోసం కేంద్ర ప్రభుత్వం అద్భుత అవకాశం... ఇప్పటికే 2.1 లక్షల మంది చేరారు. మహిళల కోసం కేంద్ర ప్రభుత్వం అద్భుత అవకాశం... ఇప్పటికే 2.1 లక్షల మంది చేరారు వుమెనియా అనే ఇనిషియేటివ్ ద్వారా మహిళా ఎంట్రప్రెన్యూర్స్, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ (ఎస్‌హెచ్‌జీస్) తమ ఉత్పత్తులను ప్రభుత్వ కొనుగోలుదారులకు నేరుగా అమ్మగలుగుతున్నారు. ఇది జిఈఎం ప్లాట్‌ఫామ్ ద్వారా జరుగుతుంది. ఇందులో హ్యాండీక్రాఫ్ట్స్, హ్యాండ్లూమ్, జ్యూట్, కాయిర్, హోమ్ డెకోర్, ఆఫీస్ ఫర్నిషింగ్స్ వంటి విభాగాలు ఉన్నాయి. 2025-26 ఆర్థిక సంవత్సరంలో 2.1 లక్షల మహిళ ఎంఎస్‌ఈలు జిఈఎంలో నమోదు అయ్యి, 13.7 లక్షల ఆర్డర్లు సాధించారు. ప్రభుత్వ ఈ మార్కెట్‌ప్లేస్ (జిఈఎం) అనేది ఒక ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్. ఇందులో సెంట్రల్, స్టేట్ మినిస్ట్రీలు, డిపార్ట్‌మెంట్లు, ఆర్గనైజేషన్స్, పబ్లిక్ సెక్టార్ యూనిట్స్, పంచాయతీలు, కోఆపరేటివ్స్ తమ అవసరాల కోసం వస్తువులు, సేవలు కొనుగోలు చేస్తాయి. 2016లో "మినిమమ్ గవర్నమెంట్, మాక్సిమమ్ గవర్నెన్స్" అనే విజన్‌తో ఇది ప్రారంభమైంది. ఇది పేపర్‌లెస్, క్యాష్‌లెస్, కాంటాక్ట్‌లెస్ విధానంలో పనిచేస్తుంది. దేశమంతటా ఉన్న విక్రేతల నుంచి నేరుగా కొనుగోలు చేయడం

# రైలు ప్రయాణికులకు బ్యాడ్ న్యూస్!



రైలు ప్రయాణికులకు బ్యాడ్ న్యూస్! ఏప్రిల్ 28 నుండి ఈ రైళ్లు బంద్.. మీ టికెట్ క్యాన్సిల్ అయిందేమో చూసుకోండి! ట్రైన్స్, రైళ్లు, దక్షిణ మధ్య రైల్వేస్, రైల్వేస్, రైలు, ట్రైన్ క్యాన్సిల్ రైలు ప్రయాణికులకు చేదువార్త! విజయవాడ డివిజన్ పరిధిలోని రాయనపాడు యార్డ్ రీమోడలింగ్ పనుల కారణంగా దక్షిణ మధ్య రైల్వే భారీ నిర్ణయం తీసుకుంది. ఏప్రిల్ 28 నుండి మే 5 వరకు పలు కీలక రైళ్లను రద్దు చేస్తున్నట్లు అధికారిక ప్రకటన విడుదల చేసింది. మీరు ఈ తేదీల్లో ప్రయాణం ప్లాన్ చేసుకుంటున్నారా? అయితే ఏ రైళ్లు రద్దు అయ్యాయో, ఆ వివరాలేంటో ఇప్పుడే తెలుసుకోండి! ట్రైన్స్, రైళ్లు, దక్షిణ మధ్య రైల్వేస్, రైల్వేస్, రైలు, ట్రైన్ క్యాన్సిల్ దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని విజయవాడ -- దువ్వాడ సెక్షన్‌లో రాయనపాడు యార్డ్ రీమోడలింగ్ పనులు చేపట్టనున్నారు. ఈ నాన్-ఇంటర్‌లాకింగ్ పనుల కారణంగా రైళ్ల రాకపోకలకు ఆటంకం కలగనుంది. ప్రయాణికుల భద్రత, రైల్వే వ్యవస్థ ఆధునీకరణలో భాగంగా ఈ పనులను అత్యంత ప్రాధాన్యతతో నిర్వహిస్తున్నట్లు రైల్వే అధికారులు వెల్లడించారు. ట్రైన్స్, రైళ్లు, దక్షిణ మధ్య రైల్వేస్, రైల్వేస్, రైలు, ట్రైన్ క్యాన్సిల్ రద్దు చేసిన రైళ్లలో విజయవాడ నుండి సికింద్రాబాద్, గుంటూరు, భద్రాచలం

# ఫ్లిప్‌కార్ట్ భారీ శుభవార్త.. కస్టమర్లకు రూ.10 లక్షల




మీ ఫోన్‌లో ఫ్లిప్‌కార్ట్ యాప్ ఉందా? అయితే మీకు గుడ్ న్యూస్. మీరు ఏకంగా రూ. 10 లక్షల వరకు లోన్ పొందొచ్చు. ఎలానో తెలుసుకోండి. మీరు లోన్ తీసుకోవాలని అనుకుంటున్నారా? అయితే గుడ్ న్యూస్. మీ ఫోన్‌లో ఫ్లిప్‌కార్ట్ ఉంటే చాలు.. ఏకంగా రూ.10 లక్షల వరకు లోన్ పొందొచ్చు. ఎలా అని అనుకుంటున్నారా? అయితే ఈ వివరాలు తెలుసుకోవాల్సిందే. ప్రముఖ ఇ-కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్ కేవలం వస్తువుల విక్రయానికే, ఆన్‌లైన్ షాపింగ్‌కు మాత్రమే పరిమితం కాకుండా, ఇప్పుడు తన వినియోగదారులకు ఆర్థికంగా అండగా నిలిచేందుకు కూడా సిద్ధమైంది. పలు ఫైనాన్స్ కంపెనీలతో కలిసి ఫ్లిప్‌కార్ట్ రూ. 10 లక్షల వరకు వ్యక్తిగత రుణాలను ్రావతీంశీఖుశ్రీ ాశీఖఅం) అందిస్తోంది. అత్యవసర ఆర్థిక అవసరాల కోసం బ్యాంకులకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, యాప్ ద్వారానే ఈ రుణం పొందే వెసులుబాటు ఉండటం విశేషం. ఇక్కడ ఫ్లిప్‌కార్ట్ నేరుగా రుణాలు ఇవ్వదు. ఇది మీడియేటర్ మాత్రమే. ఫైనాన్స్ కంపెనీలు లేదా బ్యాంకులు రుణాలు ఇస్తాయి. డబ్బు, లోన్, ఫ్లిప్‌కార్ట్, సూపర్ క్యాష్, పర్సనల్ లోన్ ఫ్లిప్‌కార్ట్ యాప్‌లోని సమాచారంప ప్రకారం.. ఈ పర్సనల్ లోన్ కేవలం నిమిషాల వ్యవధిలోనే ఆమోదం పొందుతుంది. అర్హత కలిగిన వినియోగదారులకు గరిష్టంగా రూ. 10 లక్షల వరకు లోన్ ఇచ్చేలా ఎల్అండ్‌టీ ఫైనాన్స్‌తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఎటువంటి ఫిజికల్ డాక్యుమెంటేషన్ లేకుండా, పూర్తి డిజిటల్ ప్రక్రియ ద్వారా ఈ రుణాన్ని పొందవచ్చు. ఇది ముఖ్యంగా జీతం పొందే ఉద్యోగులకు , ఇప్పటికే ఫ్లిప్‌కార్ట్ సేవలను వాడుతున్న వారికి మంచి అవకాశం. ఫ్లిప్‌కార్ట్ నుంచి పర్సనల్ లోన్ ఎలా పొందాలో ఇప్పుడు తెలుసుకుందాం. మీరు ముందుగా ఫ్లిప్‌కార్ట్ యాప్‌లోకి వెళ్లాలి. అక్కడ కింద అకౌంట్ అనే ఆప్షన్ ఎంచుకోవాల్షి. ఆ తర్వాత మీకు ఫైనాన్స్ ఆప్షన్స్ కనిపిస్తాయి. ఇందులో ప్రిఅప్రూవ్డ్ సూపర్ క్యాష్ బ్యాలెన్స్ అనే ఆప్షన్ ఉంటుంది. దీనిపై క్లిక్ చేయాలి. ఇప్పుడు రూ.10 లక్షల వరకు లోన్ పొందొచ్చనే ఆప్షన్ మీకు కనిపిస్తుంది. ఇందులో మీరు మూడు స్టెప్‌లు పూర్తి చేయాల్సి ఉంటుంది. మొదటగా మీ వివరాలను అందించాల్సి ఉంటుంది. పేరు, పాన్ కార్డు వంటి వివరాలు ఇవ్వాలి. తర్వాత మీ లోన్ అర్హత అనేది తెలుస్తుంది. మీకు ఎలిజిబిలిటీ ఉంటే.. ఎంత వరకు లోన్ పొందొచ్చొ మీకు కనిపిస్తుంది. లేదంటే లేదు. మీకు అర్హత వస్తే.. ఎంత మొత్తం లోన్ పొందాలని అనుకుంటున్నారో.. సెలెక్ట్ చేసుకోవాలి. తర్వాత ప్రొసీడ్ కొట్టాలి. ఇప్పుడు మీకు ఈఎంఐ ఆప్షన్లు కనిపిస్తాయి. మీకు నచ్చిన టెన్యూర్, ఈఎంఐ ఆప్షన్ ఎంచుకోవచ్చు. తర్వాత ఓకే చేయాలి. 5/7

**డబ్బు, లోన్, ఫ్లిప్‌కార్ట్, సూపర్ క్యాష్, పర్సనల్ లోన్**

ఇక చివరి స్టెప్. ఇక్కడ మీరు లోన్ ఈఎంఐ ఆటోమెటిక్‌గా కట్ అవ్వడానికి మీ బ్యాంక్ అకౌంట్ నుంచి డబ్బులు కట్ చేసుకునేందుకు ఫైనాన్స్ కంపెనీకి అనుమతి ఇవ్వాలి. డెబిట్ కార్డు అవసరం అవుతుంది. ఈ ప్రాసెస్ పూర్తి చేస్తే తర్వాత మీ అకౌంట్‌లోకి డబ్బులు జమ అవుతాయి. ఇలా మీరు సులభంగానే లోన్ పొందొచ్చు. డబ్బు, లోన్, ఫ్లిప్‌కార్ట్, సూపర్ క్యాష్, పర్సనల్ లోన్ రుణ రేట్ల విషయానికి వస్తే, ఫ్లిప్‌కార్ట్ లోన్లపై వడ్డీ సుమారు 9.99 శాతం నుండి ప్రారంభమవుతుంది. మీ క్రెడిట్ హిస్టరీ , ఆదాయాన్ని బట్టి ఈ రుణ రేటు 22 శాతం వరకు మారవచ్చు. లోన్ తిరిగి చెల్లించడానికి 7 నెలల వరకు గడువును (ువఅబతీవ) ఎంచుకోవచ్చు. దీనివల్ల నెలకు కట్టే ఈఎంఐ భారం కూడా తక్కువగా ఉంటుంది. ప్రాసెసింగ్ ఫీజు కూడా లోన్ మొత్తంలో 2 శాతం వరకు ఉండొచ్చు. డబ్బు, లోన్, ఫ్లిప్‌కార్ట్, సూపర్ క్యాష్, పర్సనల్ లోన్ పెళ్లిళ్లు, వైద్య ఖర్చులు, ఇంటి మరమ్మతులు లేదా విద్యా అవసరాల కోసం అత్యవసరంగా డబ్బు కావాలనుకునే వారికి ఫ్లిప్‌కార్ట్ రూ. 10 లక్షల లోన్ ఒక మంచి ఎంపిక. అయితే లోన్ తీసుకునే ముందు వడ్డీ రేట్లు,

# అంతుచిక్కని బంగారం ధరలు... రాత్రికి రాత్రే ఎందుకీ మార్పు?

బంగారం ధరల ట్రెండ్ అస్సలు అంతుచిక్కట్లేదు. కొద్ది రోజులుగా ఇదే పరిస్థితి. పెరిగితే భారీగా పెరుగుతున్నాయి. తగ్గితే అంతే భారీగా తగ్గుతున్నాయి. దీంతో బంగారం ధర ఎటువైపు పయనిస్తుందో పసిగట్టలేకపోతున్నారు. వచ్చేవారమే అక్షయతృ ఎవ్వర్రా మీరు ఇంత చిల్లరగా ఉన్నారు..! కార్లతో కొట్టుకున్న స్నేహితుల అచ్చం భారీ బడ్జెట్ యాక్షన్ సినిమా క్లైమాక్స్‌ను తలపించేలా జరిగిన ఓ భయంకరమైన ఘటన ఇప్పుడు సోషల్ మీడియాలో సెన్సేషన్ సృష్టిస్తోంది. 40ఏళ్ల వనవాసం తర్వాత ఇంటికి మావోయిస్టు అగ్రనేత.. అన్న అంటూ జనం ఆత్మీయ స్వాగతం 40 సంవత్సర తర్వాత స్వగ్రామానికి చేరుకున్న మాజీ మావోయిస్టు దేవ్ జీ(తిపిరి తిరుపతి)కిఘన స్వాగతం పలికారు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలు. ఒకప్పుడు కలిసే ఉన్న ఈ జిల్లా ఇప్పుడు జగిత్యాల జిల్లాగా విభజించబడింది. ఈ జిల్లాలోని కోరుట్లలో భావోద్వేగ దృశ్యాలు చోటుచేసుకున్నాయి. ఎవరా వ్యక్తి నర్సింగ్ విద్యార్థినిపై అత్యాచారం.. గ్యాంగ్ రేప్ చేసి చివరికి ఆ అమ్మాయిని ఏం చేశారో తెలుసా.. వరంగల్ రాయపర్తి గిరిజన తండాలో 21 ఏళ్ల యువతి సామూహిక అత్యాచారం అనంతరం అనుమానాస్పద మృతి, కుటుంబం ఆత్మహత్య



కాదని ఆరోపణలు, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభం భారీగా తగ్గనున్న గ్యాస్ సిలిండర్ ధర.. మోదీ ప్లాన్ అదిరింది.. ఏకంగా రూ. రూ. 317 ధమాల్.. ఎల్పీజీ, పీఎన్‌జీలపై పన్నులను తొలగించాలని కోరుతూ వాణిజ్య, పారిశ్రామిక మండలి ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి లేఖ రాసింది. పన్నును తొలగిస్తే గ్యాస్ ధరలు తగ్గి, సామాన్యులకు బిగ్ రిలీఫ్ ఉంటుందని ఆ సంస్థ పేర్కొంది. యుద్ధం ఆగింది.. సీజ్ ఫైర్ ముందు అసలేం జరిగింది ? బాబోయ్.. మాకొద్దు బంగారం అంటున్న మహిళలు.. రేటు పెరిగినందుకు కాదు.. అసలు కారణం ఇదే! ఎంత బంగారం ఉన్న మహిళలకు ఇంకా బంగారం కొనాలని ఉంటుంది. బంగారం కొనిస్తామని భర్తలు అంటున్న వద్దంటున్నారు. కారణం బంగారం రేటు పెరగడం కాదంట. ఎందుకు మహిళలు బంగారం వద్దంటున్నారో తెలుసుకుందాం. మరణించిన వారికి జీతాలు! కరీంనగర్ పోలీస్ శాఖలో రూ. 1.40 కోట్ల భారీ కుంభకోణం.. వెలుగులోకి షాకింగ్ నిజాలు! మరణించిన సహోద్యోగుల పేరుతో గత నాలుగేళ్లుగా